# పరీక్ష

ఎల్యా నారాయణ్‌రావ్

అది గ్రీష్మఋతువు మధ్యాహ్నకాలం. ఎండ ప్రచండంగావుంది. వడగాడ్పు హోరున వీస్తూ మనిషిని కూడా ఆవిరిని చేసేటట్టుంది.

చిరంజీవి పీక్కుపోయిన ముఖంతో హుస్సురని నిట్టూర్చుతూ యింటికివచ్చాడు. చెమ్మటితో ముఖం కడుక్కొని, తేలబడి ఈజీ ఛైర్‌లో వాలిపోయాడు. కొడుకు ముఖంలో చిందులాడుతున్న నిరాశా, నిస్పృహలను చూసి భారంగా వంటింటికేసి వెళ్ళింది జానకమ్మ.

బాధగా కళ్ళు నొక్కుకుంటున్నాడు చిరంజీవి. ఏవో అంతులేని ఆవేశం, ఏదో చెయ్యాలన్న పట్టుదల మనిషిని నిలువెత్తున ఊపేస్తున్నాయి.

సరిగ్గా యింకా రెండు రోజులు వున్నాయి పరీక్ష ఫీజు కట్టడానికి. తను ఆ నంభై రూపాయలు కట్టకపోతే పరీక్షకు కూర్చోనివ్వరు. ఇన్నాళ్ళూ తను చదివిందీ వ్యర్థమవుతుంది. ఇంట్లో వున్న కాస్త నగానట్రా తన మూడేళ్ళ చదువుకే అర్పితమయ్యాయి. పోనీ స్కాలర్‌షిప్ లాంటి దేమైనా ఆశిద్దామంటే, తనేదో అగ్రకులం వాడట! అలాంటి స్కాలర్‌షిప్‌లకు తను అర్హుడు కాదట. ఈ ఏమిటీ కులాల ప్రసక్తి. అగ్రకులాల వారందరూ ఐశ్వర్యంతో తులతూగుతున్నారా? వాళ్ళలో పేదవాళ్ళు లేరా? మరి వాళ్ళ సంగతేమిటి? "మేం వెనకబడిన కులాల వారిని ఉద్ధరిస్తాం" అని నడుంకట్టుకున్నారే, మిగతావారి సంగతేమిటి? తను గొప్ప కులంలో పుట్టడమే గొప్ప నేరంగా పరిగణించింది. అసలీ కులాలు, మతాల ప్రసక్తి యెందుకు? మనిషిని విడివిడిగా యెంచి చూసేందుకే ఈ కులాలేగా??

చిరంజీవి మనస్సు చిరాకుతో, అశాంతితో నిండిపోయింది. తను ఈ ఫీజు నిమిత్తమై యెందరెందరినో అడిగి చూశాడు. అందరూ మొండి చెయ్యి చూపించారు. పాపం! వారికి మాత్రం ఎక్కడి నుండి వస్తుంది? తను



ఆశలు రాలుతూ చుట్టూ తిరుగుతూ కనిపిస్తున్నాయి. జీవితం చివరి దశవరకూ కష్టాల్నే అనుభవించి, యింకా అవకాశంవుంటే తనకొడుక్కు సాయపడాలన్న ఆదుర్దా కనిపిస్తోంది శిథిల భవనంలావున్న తన తల్లి దీన ముఖవైఖరి చూడగానే చిరంజీవి గుండె కలుక్కుమంది. ఈ చల్లని తల్లిని, అమృతమూర్తిని సుఖపెట్టని తన జన్మ ఎందుకనుకున్నాడు. తనలోపొంగే భావపరంపరను అణచుకుంటూ "ప్రయత్నిస్తున్నానమ్మా! నువ్వేం గాభరా పడకు. నా స్నేహితుడు ఫీజు డబ్బు రేపు ఇస్తానన్నాడమ్మా. ఇక నువ్వేం దిగులుపడకు" అన్నాడు.

"దీపం పెట్టేవేళకు ఎంత మంచి మాట చెప్పావురా" అని సంతోషంగా లోనికి నడిచింది.

కలుక్కుమంది చిరంజీవి హృదయం. తను అబద్ధం చెప్పి, తల్లిని వంచిస్తున్నాడు. కానీ తప్పదు తను నిజం చెప్తే ఆ హృదయం తట్టుకోలేదు.

భగవంతుడు తనకి ఐశ్వర్యం యివ్వకపోయినా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని మాత్రం యిచ్చాడు. తను సహాయార్థంగా నాలుగు వందల సి. సి. రక్తాన్ని దానం యివ్వచ్చు.

అర్ధరాత్రి తండ్రి తప్పతాగి వచ్చాడు తూలుతూ. కాసేపు తిట్లతో అరుపులతో మూల్గి, ఒంటిగంటకు మళ్ళీ ప్రశాంతత ఆవరించింది. నిద్రపట్టడంలేదు చిరంజీవికి. ఎప్పుడెప్పుడు తెల్లారుతుందాని యెదురు చూస్తున్నాడు గొంతులో గుటకపడక దగ్గు తెర వచ్చింది. కాసేపు గిలగిలలాడాడు. అబ్బ! ఏమిటీ దగ్గు. ఈ పరీక్షలముందు ఏం జ్వరం ముంచుకువస్తుందో? అలా మాగన్నుగా ఉండిపోయాడు.

* * *

మర్నాడు ఉదయం హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ దగ్గర బెరుగ్గా నిలబడ్డాడు చిరంజీవి. అంతా ఒకటే గాభరాగా వుంది చిరంజీవికి. మెల్లగా వార్డ్ బాయ్‌ని అడిగేడు డబ్బెంత యిస్తారని. వంద సి. సి.కి పదిహేను రూపాయలిస్తాడు. చిరంజీవి హృదయం ఆనందంతో గంతులు వేసింది. నర్స్ రాక కోసం ఎదురుచూస్తూ, ఆలోచిస్తున్నాడు. అతని కళ్ళముందు తను ఫీజు కట్టినట్టు, టిక్‌నెస్ వచ్చినట్టూ... ఏంది? ఒకవేళ పరీక్షను తలచుకొని 'నెర్వస్' అవుతున్నానా? సన్నని శబ్దహాసం చిరంజీవి పెదవులమీద వెలసింది.

పార్కులోవున్న వీరేశలింగం గ్రంథాలయంకి వెళ్ళాడు. ఆరోజు పేపరు తీసుకొని ఓ మూల కూర్చుని చదవసాగాడు. యథాలాపంగా పేపర్‌ని తిరగేస్తున్న చిరంజీవి హఠాత్తుగా ఒకచోట ఆగిపోయాడు. గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి. జాగ్రత్తగా పేపర్‌ని మడిచి చదవసాగాడు—

చూస్తూనే వున్నాడు, తన మిత్రుల దైనందిన జీవితాల్ని. 'రేపు' అన్న పదం చిరంజీవి గుండెల్లో భయాన్ని, ఆందోళనను రేకెత్తిస్తోంది. బలవంతంగా కళ్ళు మూసుకున్నాడు.

చిరంజీవి తండ్రి లోకనాథం ఒక ప్రైవేట్ ఫరంలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. అతనికొచ్చే జీతం అతని తాగుడుకే సరిపోదు. ఇంట్లో పెళ్ళాం బిడ్డలు ఎలాగున్నారన్న సంగతి వాడి కక్కరలేదు. భార్య అంటే వాలుగుతంతే ఏదో, నేళకి తిండి పెడ్తే ది అని లోకనాథం భావం. లేకగా తిరిగే తండ్రిపై చిన్నప్పటినుండీ ఎటువంటి అభిప్రాయం లేదు చిరంజీవికి. సృష్టిలో యిలాంటి మనుషులూ వుంటారని తెలుసుకున్నాడు. తను చాలా తొందరపడి కాలేజీలో చేరాడని బాధపడే వాడు. యిల్లు గడవడానికై తన తల్లి కుట్టు మిషన్ పనులు వగైరా సంపాదనకు, తనూ తోడు వుంటే ఎంత బాగుండేదోనని అనిపిస్తోంది వ్వాడు. ఆ హాతు లెరుగకుండా పై చదువులు చదవడం యెంత కష్టమో జీవితంలో మొదటి సారిగా తెలుసుకున్నాడు.

సమయం మూడు గంటలు కావస్తోంది. అంతవరకూ వంటింటిలో కునికిపాట్లు పడుతున్న జానకమ్మ ఉలిక్కిపడి లేచింది. కొడుక్కు యింతవరకూ భోజనం పెట్టలేదన్న భావంతో అన్నం తాను వొండించుకుంటూ చిరంజీవి దగ్గరకొచ్చి, "భోజనానికి లే నాయనా!" అంది. మౌనంగా కాళ్ళు కడుక్కొని, పీట వాల్చుకుని కూర్చున్నాడు.

"ఫీజు విషయం ఏమయింది నాయనా!" అన్నది జానకమ్మ.

తలెత్తి తల్లి కేసి చూసాడు. ప్రపంచంలో ఉన్న మాతృత్వానికి ప్రతీకగా వుంది జానకమ్మ. గుంటలుపడ్డ ఆ కళ్ళలో తన కొడుకు భవిష్యత్ పట్ల ఆరాటం, జీవితపు ఆశలు,

పడకు!" అని కంచం ముందు నుంచి లేచిపోయాడు.

సాయంత్రం ఐదయినా యింకా వేడిగాల్పులు వీస్తూనే వున్నాయి. పార్కుదాకా వెళ్దామని బయలుదేరబోయాడు. గది దాటి రెండడుగులు వేసేలోపే, దగ్గుతెర ఉప్పెనలా ముంచుకువచ్చి, చిరంజీవిని ఉక్కిరిబిక్కిరి చేసింది. గుండెల్ని కోసుకుంటూ, పేగుల్ని మెలితిప్పుతూ వచ్చిన దగ్గుతెరకు తల్లడిల్లిపోయాడు.

జానకమ్మ హడలిపోతూ "ఏమయిందిరా?" అంటూ దగ్గరకు వచ్చింది. గొంతును సవరించుకుంటూ "పొలమారిందమ్మా" అని మంచినీళ్ళు తాగి బయలుదేరాడు.

నిర్విరామంగా రోడ్డుమీద బండ్లు, మనుషులు ఎవరికోసం ఆగకుండా ముందుకు సాగిపోతున్నారు.

చిరంజీవి పార్కుకు చేరేటప్పటికి ఒళ్ళంతా చెమటలు పట్టి, ఆయాసపడిపోయాడు. తనలో ఈ అకాల అశక్తికి ఆశ్చర్యపోయాడు. మాంచి ఫుట్‌బాల్ ఆటగాడ్ని. ఎన్నిమైళ్ళు నడిచినా ఆయాసం చెందని వాడిని; కానీ, ఈ అయిదు ఫర్లాంగులు నడిచేసరికి యింత

"నమ్మశక్యం కాని, సంఘ సంస్కర్త శ్రీమతి భారతీముఖర్జీ తన ముప్ఫయి అయిదో జన్మదినాన్ని పురస్కరించుకొని, హాస్పిటల్‌కు రక్తదానం చేసారు. ఆవిడ ఏళ్ళేటా యిలా రక్తదానం చెయ్యటం పరిపాటి. అలా చెయ్యడంవల్ల తనకెంతో ఆత్మశాంతి లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యశాఖామంత్రి ఒక ప్రత్యేక సందర్భంలో ప్రస్తావిస్తూ ఈమెను అభినందించారు."

చిరంజీవిలో ఉత్సాహం పెల్లుబికింది. పదే పదే ఆ 'కాలమ్'ని చదువుకున్నాడు. నిజమే! రక్తదానం చేస్తే ప్రతిఫలంగా డబ్బునిస్తారు. కొందరు ఫ్యాషన్ కోసం చేస్తే, కొందరు త్యాగం కోసరం చేస్తే, తను తన అవసరాన్ని గడుపుకొనడానికై చేస్తాడు. తనని యింతవరకూ వేధించిన సమస్య క్షణంలో తేలిపోయింది. యింటికి బయలుదేరాడు చిరంజీవి. తుఫాన్ పిదప ఆవరించిన ప్రశాంతి కలిగింది. "భగవాన్! నీవు దయామయుడివి" అనుకున్నాడు.

కొడుకు ముఖంలో కొత్త వెలుగులు చూస్తూ, ఏదో అడగబోయింది జానకమ్మ. ఆప్యాయంగా తల్లికేసి చూస్తూ— "ఒక

త్వరలో

## జీవిత వనంలో కొత్త గాలి !

సీరియల్

పరీక్షలో గెలుపు సాధించినట్లు, తల్లి పాదాలకు నమస్కరిస్తున్నట్లు, సజల నేత్రాలతో తల్లి తనని గర్వంగా చూస్తూ అక్కున చేర్చుకున్నట్టు వంటి దృశ్యాలు గోచరిస్తున్నాయి.

"ఎస్ మిస్టర్!" అంది నర్సు చిన్నగా నవ్వుతూ. నమస్కరిస్తూ "నా పేరు చిరంజీవి రక్తం దానం చెయ్యాలని వచ్చాను" అన్నాడు తడారుతున్న కంఠంతో.

"యూ ఆర్ వెల్‌కం" అని చిరంజీవి పేరు, వయసు వగైరాలన్నీ రిజిస్టర్‌లో రాసుకుని, లోపల డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళింది. డాక్టర్ ప్రోత్సాహకరంగా భుజంతట్టి చిరంజీవి రక్తాన్ని కాస్త పిరెంట్ లోకి తీసుకుని పరీక్షించసాగాడు.

పదినిముషాలనంతరం, డాక్టర్ పెదవి విరుస్తూ, "సారీ మిస్టర్! మీరు బ్లడ్ డొనేట్ చెయ్యడానికి పనికిరారు" అన్నాడు.

చిరంజీవికి ఏమీ అర్థంగాక, అయోమయంగా చూస్తూ "సార్!" అని అన్నాడు అస్పష్టంగా!!

"ఎస్ మిస్టర్! మీ బ్లడ్‌లో టి. బీ; బాక్టీరియాలు వున్నాయి. ఇప్పుడే జబ్బు ఇనిషియల్ స్టేజిలో వుంది. త్వరగా ట్రీట్‌మెంట్ తీసుకుంటే నయమవుతుంది. ఐ యామ్ సారీ!" అని డాక్టర్ వెళ్ళిపోయాడు.

భూమి గిర్రున తిరుగ సాగింది. తన కళ్ళ ముందరే ఆశాలత కూకటి వేళ్ళతో సహా కూలిపోయింది. తన భవిష్యత్తు సజీవంగా సమాధి అవుతున్నట్టుంది. అంతరంగం అట్టుడుగుల్ని చీల్చుకుంటూ కన్నీటిధార ఉబుకుతోంది.

చైతన్యరహితంగా, నిస్తేజంగా అలా విలపిస్తూ వుండిపోయాడా విధివంచితుడు ●